

19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

శనివారం,24 జనవరి 2026

8 పేజీలు


# కార్యకర్తలను దేవుళ్ళుగా భావించే పార్టీ టిడిపి

**- రాజకీయాల్లో 'బడేటి ' అంటేనే ఒక బ్రాండ్ - వైభవంగా జిల్లా కార్యవర్గం ప్రమాణ స్వీకారం**







**ఏలూరు,మేజర్‌న్యూస్ :** కార్యకర్తలే దేవుళ్ళుగా భావించేది ఒక్క తెలుగుదేశం పార్టీయేనని, పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టిస్తోన్న ప్రతి కార్యకర్తకూ సముచిత స్థానం కల్పించేందుకు పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రత్యేక ఆలోచనతో ముందుకెళ్తున్నారని రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు.రాజకీయాల్లో బడేటి అంటే ఒక బ్రాండ్ అని, అటువంటి కుటుంబానికి చెందిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సారధ్యంలో జిల్లాలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఏలూరుకు సమీపంలోని క్రాంతి కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగినకార్యక్రమంలో జిల్లాపార్టీ అధ్యక్షులు ,ఎమ్మెల్యే బడేటి చంటి, ప్రధాన కార్యదర్శి జగ్గవరపు ముత్తారెడ్డితో పాటూ మిగిలిన కార్యవర్గ సభ్యులతో మాజీ అధ్యక్షులు,ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు ప్రమాణ స్వీకారం చేయించారు. వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పార్థసారధి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. తొలుత జిల్లా అధ్యక్షులు బడేటి చంటికి పలు ప్రాంతాల్లో అపూర్వ స్వాగతం లభించింది.సభాప్రాంగణానికి చేరుకున్న ఆయనకు అభినందనలు తెలిపేందుకు నాయకులు, కార్యకర్తలు పోటీపడడంతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది.సభ ప్రారంభానికి ముందు టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి,దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి ఎంపి పుట్టా మహేష్ కుమార్,జిల్లా అధ్యక్షులు బడేటి చంటితో పాటూ పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేశారు.ఈసందర్భంగా జరిగిన సభలో మంత్రి పార్థసారధి మాట్లాడుతూ అందర్నీ ఏకతాటిపైకి తీసుకెళ్ళే విధంగా జిల్లా పార్టీ రథసారధి బడేటి చంటి పాటుపడాలని సూచించారు.అందుకూఅందరుబాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం కూడా ఉందనిఈసందర్భంగా అభిప్రాయపడ్డారు. అప్పుడే పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యసాధన దిశగా పార్టీని విజయపథంలో నడిపేందుకు శక్తియుక్తులు సరిపోతాయన్న ఆయన, వైసిపి చేస్తోన్న కుయుక్తులను, విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఎంపి పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ దేశంలో పటిష్టమైన సంస్థాగత నిర్మాణం ఉన్న పార్టీల్లో బిజెపి మొదటి స్థానంలో ఉంటే ఆ తర్వాత తెలుగుదేశం పార్టీకే ఆ స్థాయిలో సంస్థాగతంగా మంచి బలం ఉందని చెప్పారు. రానున్న స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ జిల్లా అధ్యక్షులు బడేటి చంటి సారథ్యంలో నూతన పార్టీ కార్యవర్గం పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.

- తరువాయి 2లో..

## దక్షిణపు వీధి గంగానమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎస్‌పి



**ఏలూరు,మేజర్‌న్యూస్** :నగరంలోని దక్షిణపువీధి గంగానమ్మ అమ్మవారిని జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ దర్శించుకున్నారు. అనంతరం ఆయన దక్షిణపు వీధిజాతర మహోత్సవ కార్యక్రమ రూట్ మ్యాప్‌ను తనిఖీ చేశారు,జాతరసాగేమార్గంలోఆయన తనిఖీలుచేపట్టారు. జాతర నిర్వాహకులు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్‌కు దక్షిణపు వీధి జాతర మహోత్సవకార్యక్రమం 2026 మేమెంటోను అందించారు.జాతర కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు పూర్తి చేసామని ఎస్పీ తెలిపారు.

## పుష్కర పుణ్య స్నానాలు చేసేందుకు పటిష్టమైన ప్రణాళిక

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సిఎం సమీక్ష**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రజలు పుష్కర పుణ్య స్నానాలు చేసేందుకు పటిష్టమైన ప్రణాళిక రూపొందిస్తున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకు తెలియజేసారు.గోదావరి పుష్కరాలు -2027 ఏర్పాట్లపై రాష్ట్ర మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులతో రాష్ట్ర సెక్రటేరియట్ నుండి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్

- తరువాయి 2లో..





(ఫైల్ ఫోటోలు)





## తెలంగాణలో రోడ్డు ప్రమాదం బావ,బావమరిది మృతి

**కామవరపుకోట,మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం కల్లూరు మండలం లింగాల సమీపంలో శుక్రవారం ఉదయం గ్రీన్ ఫీల్డ్ హైవేపై రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ రోడ్డు ప్రమాదంలో కామవరపుకోట మండలం కెఎస్ రామవరం గ్రామానికి చెందిన గట్టు రాంబాబు (32),అతని బావమరిది జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామానికి చెందిన కొమ్ము సాయి(35) సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. వీరిద్దరూ ఒక ప్రైవేట్ కంపెనీలో సీడ్ ఆర్గనైజర్లుగా పనిచేస్తున్నారు. ఖమ్మం, వైరా ప్రాంతంలో పంటల పరిశీలన నిమిత్తంవెళ్లే క్రమంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు సన్నిహితులు తెలిపారు.రాంబాబుకు భార్య, ఇద్దరు పిల్లలు,సాయికి భార్య,ఒక బాబు ఉన్నట్లు తెలిపారు. వీరి మృతదేహాలను పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించినట్లు స్థానిక పోలీసులు తెలిపారు.ఇద్దరుయువకుల మృతితో కేఎస్‌రామవరం, లక్కవరంగ్రామాలలోవిషాదఛాయలు అలుముకున్నాయి.

# ప్రజలకు, రైతులకు,పారిశ్రామిక రంగానికి నాణ్యమైన,చౌకగా విద్యుత్

**- అందించుడమే కూటమి లక్ష్యం : విద్యుత్తురంగంలో పలు సంస్కరణలు**

**- మంత్రులు గొట్టిపాటి,పార్థసారధి,ఎంపి మహేష్,ఎమ్మెల్యేలు రోషన్,ధర్మరాజు,చింతమనేని**







**లింగపాలెం,మేజర్‌న్యూస్ :** లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో శుక్రవారం విద్యుత్తు ఉపకేంద్రం ప్రారంభోత్సవ అనంతరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి,ఎంపి పుట్టా మహేష్ కుమార్,ఎమ్మెల్యేలు సొంగారోషన్ కుమార్,పత్సమట్ల ధర్మరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్తు రంగంలో పలుసంస్కరణలు తీసుకు వచ్చామని,రాష్ట్రంలో ప్రజలకు, రైతులకు,పారిశ్రామిక రంగానికినాణ్యమైన,చౌకగా విద్యుత్తును అందించుటయే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తున్నామనిఅన్నారు. రాష్ట్రంలో విద్యుత్తు రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని తెలిపారు.ప్రజలకు నాణ్యమైన, నిరంతరరాయంగా విద్యుత్తు సరఫరా అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు, వ్యవసాయ రంగానికి,

- తరువాయి 2లో..

# ప్రజలకు, రైతులకు,పారిశ్రామిక రంగానికి నాణ్యమైన,చౌకగా విద్యుత్

**మొదటిపేజి తరువాయి**

పరిశ్రమలకు అవసరమైన శక్తి వసతులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. గ్రామీణ ,పట్టణ ప్రాంతాల్లో కొత్త సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌మిషన్ లైన్లు, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థల ఆధునీకరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. అంతరాయాలను తగ్గించి,సాంకేతిక నష్టాలను నియంత్రించేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. ఇంధనరంగంలో స్వయంసమృద్ధి సాధించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుతుందని, పునరుత్పాదక శక్తి వనరులు అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ విశ్వసనీయమైన విద్యుత్తు సరఫరా అందించే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ 2029 నాటికి రాష్ట్రంలో అర్హులు అయిన ప్రతి నిరుపేద కుటుంబానికి స్వంత ఇంటికలను నిజం చేసి చూపుతామని అన్నారు. గత పాలకులు బాధ్యత లేని ప్రభుత్వం అని, కూటమి ప్రభుత్వం బాధ్యత గల ప్రభుత్వమని ఇప్పటికే ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు.తన నియోజకవర్గంలో స్వంత డబ్బులు ఖర్చుపెట్టి అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేసిన మంచి మనిషి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ 18 నెలలు కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం జోడు గుర్రాల్లా ముందుకు పరుగులు పెడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పామాయిల్ రైతులకు రూ 12 వేలు నుండి రూ 19 వేలు వరకు పెంచామని అన్నారు. వచ్చే పదేళ్లలో రూ రూ 40 వేలు నుండి రూ 45 వేలు వరకూ ఆదాయం పెరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పొగాకు పంట క్రమంగా తగ్గించాలని, లేదంటే క్యాన్సర్ పేషెంట్లు మరింత పెరుగుతారని కావున పొగాకు రైతులు పొగాకు పంటకు బదులుగా పామాయిల్ వేసుకోవాలని కోరారు.ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్తు ఉపకేంద్రం ప్రారంభోత్సవం తో దీర్ఘకాలిక సమస్యలు తొలగి పోయాయని,ఇద్దరు మంత్రులు ఇక్కడకు రావడం ఒక పండగ వాతావరణంలో ప్రారంభించుకోవడం మంచి శుభపరిణామం అన్నారు. విద్యుత్తు ఉపకేంద్రం నిర్మాణానికి రైతులు ముందుకు వచ్చి స్థలం ఇచ్చారని, వారికి హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. చింతలపూడి ప్రాజెక్టు పనులకు భారత సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని,అయిదు నెలల్లో పనులకు శ్రీకారంచుట్టనున్నామని తెలిపారు.ఈ బహిరంగ సభలో మాజీ ఎమ్మెల్యే గంటా మురళీ రామకృష్ణ,విద్యుత్తు శాఖ అధికారులు, మండల వివిధ అధికారులు, నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధులు,యంపిపి ముసునూరి వెంకటలక్ష్మి, జెడ్పీటిసి సభ్యులు వడ్లాని హరినాథ రాజు,మేకల రాజ్యలక్ష్మి, మట్టా సురేష్,గ్రామ సర్పంచి కొత్తూరి మౌనిక, కూటమి నాయకులు, ప్రజలు, రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**– ఆటో,ట్రాక్టర్ డ్రైవర్లకు యూనిఫామ్ షర్ట్‌లు పంపిణీ**

**టి.నర్సాపురం,మేజర్ న్యూస్ :** టి. నరసాపురంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సొసైటీ పెట్రోల్ బంక్ వద్ద సొసైటీ చైర్మన్ జోనుబోయిన సోంబాబు, డైరెక్టర్ల చే ఆటో యూనియన్,ట్రాక్టర్ డ్రైవర్లకు యూనిఫామ్ షర్ట్స్ పంపిణీ చేసి లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సోంబాబు మాట్లాడుతూ యువ నాయకులు విద్యావంతుడు తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి చిన్న వయసులోనే ఎంతో కష్టపడుతూ యువతకు దారి చూపే నాయకులు లోకేష్ జన్మదిన వేడుకలు మనమందరం కలిసి ఇక్కడ నిర్వహించడం చాలా ఆనందంగా ఉంద న్నారు. కార్యక్రమంలో అద్దంకి జగ్గారావు,కొల్లి మురళి,కిలారు సాంబశివ



రావు,కొనకళ్ళ మోహన్ ,జోను బోయిన శేషారావు,రాచబంటు ఏమిలియా ,ఆటో డ్రైవర్లు,ట్రాక్టర్ డ్రైవర్లు,రైతు సోదరులు,సొసైటీ సీఈఓ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్; తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇంచార్జ్,రాష్ట్ర భవన,ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లిఖార్జున రావు (బాబ్జి) ఆధ్వర్యంలో వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బలుసులమ్మ తల్లి, గాయత్రీ తల్లి అమ్మవారి గుడి, విశ్వదుర్గేశ్వరి అమ్మవారి ఆలయం నందు పూజా కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ హాస్పటల్ నందు పేషెంట్లకు బ్రెడ్ ,ఫ్రూట్స్ పంపిణీ, పేదవారికి చీరల పంపిణీ చేశారు, పార్టీ కార్యాలయం నందు సర్వమత ప్రార్థన కార్యక్రమము, కేక్ కటింగ్ జరిగింది. వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమనకు గొర్రెల శ్రీధర్, రాంపండు, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు,క్లస్టర్ యూనిట్ ,భూత్ ఇన్చార్జిలు, ఎన్డీఏ కూటమి సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఎన్జీజివోల సంఘం

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డేటా కాంప్లెక్స్‌లో శుక్రవారం జిల్లా ఏపీ ఎన్జీజివోస్ అసోసియేషన్ తొలి సమావేశం అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ ఏపీ ఎన్జీజివోస్ అసోసియేషన్ దశాబ్దాలుగా ఉద్యోగుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఏకైక సంఘమని తెలిపారు.జిల్లా ఎన్నికలు ముగిశాయి కాబట్టి రాష్ట్ర ఎన్నికలకు త్వరలో శంఖారావం పూరిస్తున్న తరుణంలో ఈ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లకు ఒక ఆశాజ్యోతిగా వుంటూ సమయస్ఫూర్తిగా ప్రతి విషయాన్ని సునిశితంగా పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న అలపర్తి విద్యాసాగర్ నాయకత్వాన్ని ,వారికి చేదోడు వాదోడుగా వుంటున్న డివి రమణల ప్యానెల్ ని జిల్లా తరపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవంగా ఆమోదించాలని తీర్మానం ప్రవేశ పెట్టారు.

# పాలకొల్లు పరిసర గ్రామాలకు రైలు సౌకర్యాలు కల్పించాలి



పాలకొల్లు / విజయవాడ,మేజర్ న్యూస్: రైల్వే డివిజన్‌లో జరిగిన 134వ డిఆర్‌యుసిసి మీటింగు నందు బిజెపి సీనియర్ నాయకులు, సెంట్రల్ రైల్వే డిఆర్‌యు సిసి మెంబర్ జక్కంపూడి కుమార్ పాల్గొన్నట్లు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన పాలకొల్లు పరిసర గ్రామాల ప్రజలు, ప్రయాణీకులు, భక్తులు, సీనియర్ సిటిజన్స్, అన్ని వ్యాపార సంస్థల తరపున ఛాంబర్ ఆఫ్ కామర్స్ తదితరుల సౌకర్యార్థము పాత ట్రైన్లు పునరుద్ధరణ, వీక్లీ స్పెషల్ ట్రైన్ లను ప్రతిరోజు నడపడం, కొత్తగా కొన్ని ఊర్లకు ట్రైన్లు వెయ్యడం, ట్రైన్ల నిర్వహణ, పాలకొల్లు స్టేషన్ లోని సౌకర్యాలు తదితర అంశాలను గురించి చర్చించి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ విషయాలన్నీ కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ తో చర్చించడం జరిగినదని ,ఆయన కేంద్ర రైల్వే మంత్రి తో మాట్లాడి త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తానని సానుకూలంగా స్పందించడం జరిగిందని, కుమార్ తెలియజేశారు.

– మెమోరండంలో పేర్కొన్న అంశాలు – నరసాపురం నుండి కాశి ,అహ్మదాబాద్ లకు కొత్త ట్రైన్లు వేయాలి.పూర్వం ఉన్న నరసాపురం నుండి విశాఖపట్నం అలాగే భీమవరం నుండి రాజమండ్రి ట్రైన్ లను తిరిగి పునరుద్ధరించాలి. నర్సాపురం నుండి బెంగళూరు, తిరువన్ మలై కు ప్రస్తుతం ఉన్న వీక్లీ స్పెషల్ ట్రైన్ లను ప్రతిరోజు నడిచేలా రెగ్యులరైజేషన్ చేయాలి. వీరవాసరం, మించిలి, అత్తిలి రైల్వే స్టేషన్లలో అన్ని రైల్లు ఆగేలా చర్యలు తీసుకోవాలి.పాలకొల్లు–భీమవరం రైల్వే గేటు వద్ద అండర్ పాస్ బ్రిడ్జి పనులను త్వరగా మొదలు పెట్టాలి.భద్రత దృష్ట్యా పాలకొల్లు రైల్వే స్టేషన్‌లో ఆర్పీఎఫ్ సిబ్బందిని పెంచాలి.పెనుగొండ, మార్టేరు, కవిటం, జున్నూరు, ఆచంట, పెనుమదం ప్రయాణీకుల సౌకర్యార్థము అదనముగా ఈశాన్య ప్రవేశం నిష్క్రమణ ద్వారమును ఏర్పాటు చేయాలని కోరారు.ఈ సమావేశానికి కుమార్‌తో పాటుగా నర్సాపురం డి ఆర్ యు సిసి మెంబర్ పెద్దిరాజు కూడా పాల్గొన్నారు.

# కార్యకర్తలను దేవుళ్ళుగా భావించే పార్టీ టిడిపి

**మొదటిపేజి తరువాయి**

జిల్లా పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ సమన్వయం, సమర్థత, సమాలోచనలతో తెలుగుదేశం పార్టీని ఏలూరు జిల్లాలో తిరుగులేని శక్తిగా నిలిపేందుకు అందరి సహకారంతో పాటుపడతానని పేర్కొన్నారు. ముఖ్యంగా పార్టీ కార్యకర్తల మనోభావాలు కాపాడే విధంగా అత్యంత నిబద్ధతతో ముందుకెళ్తానన్నారు.ఒకపక్క టిడిపిని బలోపేతం చేస్తూనే, మరోపక్క కూటమి సఖ్యతను కాపాడే లక్ష్యంతో బాధ్యతాయుతంగా పనిచేస్తానని చెప్పారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్? మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జెండాను తొలినుండి మోస్తూ వచ్చిన వారికి భవిష్యతులో ప్రాధాన్యత కల్పించే దిశగా ఆలోచన చేయాలని సూచించారు. కూటమి అంటే టిడిపి, బీజేపి, జనసేన మాత్రమేనన్న ఆయన ఇతర పార్టీల వారెవరూ కాదంటూ నొక్కి వక్కాణించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గవరపు ముత్తారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పార్టీ పటిష్టతకు తమ కమిటీ శక్తివంచన లేకుండా కృషిచేస్తుందని చెప్పారు.

ఇంకా సభలో జోన్ – 2 పరిశీలకులు మందలపు రవి, ఎమ్మెల్యేలు సొంగా రోషన్ కుమార్, పితాని సత్యనారాయణ, రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్ పర్సన్ పీతల సుజాత తదితరులు మాట్లాడుతూ నూతన కమిటీకి అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో పార్టీకి మరిన్ని విజయాలు చేకూర్చే విధంగా చిత్తశుద్ధితో కృషిచేయాలని సూచించారు. అనంతరం మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులను జిల్లా పార్టీ అధ్యక్షులు బడేటి చంటి ఘనంగా సన్మానించారు.

ఆ తర్వాత 7 నియోజకవర్గాల నుండి తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలలు, దుశ్శాలువాలు, పుష్పగుచ్ఛాలతో జిల్లా పార్టీ అధ్యక్షులు బడేటి చంటిని అభినందించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మరడాని రంగారావు, జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్,ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు, మాజీ ఎమ్మెల్యేలు అంబికా కృష్ణ, ఘంటా మురళీ రామకృష్ణ, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఆర్టీసి విజయవాడ జోన్ – 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఏలూరు ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, దెందులూరు ఎఎంసీ చైర్మన్ గారపాటి రామసీత, కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, చోడే వెంకటరత్నం పలువురు పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుష్కర పుణ్య స్నానాలు చేసేందుకు పటిష్టమైన ప్రణాళిక

**మొదటిపేజి తరువాయి**

ద్వారా ముఖ్యమంత్రి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లాలో గోదావరి పుష్కరాలకు ఏర్పాట్లపై ముఖ్యమంత్రికి కలెక్టర్ తెలియజేస్తూ జిల్లాలో ప్రస్తుతం పోలవరం, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో పుష్కర స్నానాలకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

ప్రస్తుతం 36 ఘాట్లు ఉన్నాయని,కొత్తగా మరో 7 ఘాట్లు ఏర్పాటుకు ప్రతి పాదిస్తున్నామని, వీటికి సంబంధించి మరమ్మత్తులు, నూతన నిర్మాణాలు, రోడ్లు, ప్రజలకు సౌకర్యాల ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. జిల్లాలో పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతంలోని పోలవరం మండలంలో అత్యధికంగా ఘాట్లు ఉన్నాయని, ఆ ప్రాంతంలో పుష్కర పుణ్యస్నా నాలు చేసిన భక్తులు దగ్గరలోని ద్వారకా తిరుమల వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలను సందర్శనకు పర్యాటక సర్క్యూట్ ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 2027 గోదావరి పుష్కరాలకు 8 నుండి 10 కోట్ల మంది పుష్కర పుణ్య స్నానాలు చేసే అవకాశం ఉన్నందున,అందుకు తగిన విధంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, అందుకు సంబంధించి సవివరమైన ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ, జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 26న అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేసి నిరసనలు




**– 30న మహాత్మా గాంధీ విగ్రహాల వద్ద నిరసనలు తెలపాలి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి పేదల ఉసురు కేంద్ర మోడీ ప్రభుత్వం తీస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ విమర్శించారు. శుక్రవారం ఏలూరు అన్నే వెంకటేశ్వర భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం తామా ముత్యాలమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని, 2025 నూతన నల్ల చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేయాలని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలైన ఈ రోజున పేదల హక్కులు కాపాడాలని పని హక్కు ఇవ్వాలని రాజ్యాంగంలో పొందుపరిచిన జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కొనసాగించాలని కోరారు. ఏపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 26న అంబేద్కర్ విగ్రహాలకు పాత చట్టాన్ని కొనసాగించాలని కొత్త చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రాలు అందజేయాలన్నారు. ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం జనవరి 30న మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వాలని, నిరసనలు తెలపాలని వ్యవసాయ కారం సంఘం జిల్లా కమిటీ పిలుపునిచ్చిందన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఏ రవి, ఎం జీవరత్నం, సిహెచ్ మాధవ, ఎస్ కే కరిముల్లా, కారం వెంకట్రావు, వై. సీత, అందుగుల ప్రభాకరరావు, ఎస్.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులచే శ్రీ సరస్వతి దేవికి పూజాలు

**– పాల్గొన్న మేయర్ నూర్జహాన్ దంపతులు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** శ్రీ పంచమి సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ పాండురంగ స్వామి దేవస్థానంలో విద్యార్థులచే శ్రీ సరస్వతి దేవి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్–ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు పాల్గొని సరస్వతి దేవి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు శ్రీ సరస్వతీ దేవి అమ్మవారి అనుగ్రహం పొంది ఉన్నత చదువులు చదవాలని చిన్నారులకు ఆశీస్సులు అందించారు. ఈవో సిహెచ్ చిన నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు డి.కనక సుందర శర్మ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మేయర్ వెంట కార్పొరేటర్లు జిన్నూరు కనక నరసింహారావు, సబ్బన శ్రీనివాసరావు,దేవరకొండ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# ఏడడుగుల తాచుపాము పట్టివేత



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** మండలంలోని పేరంపేటలో శుక్రవారం ఇద్పుగంటి అనిల్ కుమార్ తన మొక్కజొన్న చేలోలో నీళ్లు పెడుతున్న సమయంలో ఏడడుగుల తెల్ల తాచుపాము ఒక్కసారిగా ప్రవేశించి భయభ్రాంతులకు గురిచేసింది. పామును గమనించిన అనిల్ కుమార్ అందుబాటులో ఉన్న స్నేక్ సివియర్స్ సొసైటీ సంస్థకు సమావేశం సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సంస్థ అధ్యక్షులు చదలవాడ క్రాంతి కుమార్ పామును చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ పాముని సురక్షితంగా అటవీ ప్రాంతంలో క్రాంతి విడిచిపెట్టారు.

# 16న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కార్యక్రమాలు



**భీమడోలు,మేజర్ న్యూస్ :** 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని, ఆదివారం భీమడోలు మండల రెవెన్యూ అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు,తహసీల్దార్ బి.రమాదేవి తెలిపారు. దీనిలో భాగంగా శుక్రవారం శ్రీ వెంకటేశ్వర జూనియర్ ,డిగ్రీ కళాశాల ఆవరణలో విద్యార్థులకు మై ఇండియా –మై ఓట్ అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించామన్నారు. కళాశాల విద్యార్థులకు ఓటు ప్రాముఖ్యత తెలియజేసే క్రమంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆదివారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని తగు రీతిలో సత్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్, ఆర్.ఐ.జగన్నాథం, కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, ఎన్.సి.సి. అధికారి శివశంకర్ పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ కు ఘన నివాళులు



**జంగారెడ్డిగూడెం,మేజర్న్యూస్ :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా పట్టణ బిజెపి ఆధ్వర్యంలో స్థానిక బోసు బొమ్మ సెంటర్‌లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి శుక్రవారం పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తాటికొండ సుధాకర్, ఉపాధ్యక్షులు సొలస రవికుమార్, నాయకులు సునీల్ దత్త,సాకు,అడబాల రత్తయ్య, సుబ్బరాయ శర్మ, తదితరులు పాల్గొని ఆయన దేశ స్వతంత్రానికి చేసిన సేవలను కొనియాడారు.

# వైభవంగా మంత్రి లోకేష్ పుట్టినరోజు వేడుకలు



**చాట్రాయి,మేజర్న్యూస్ :** మానవ వనరులు, ఐటి మరియు విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలను చాట్రాయి మండలం టిడిపి అధ్యక్షుడు ఇజ్జిగాని వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంత్రి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి పిలుపుమేరకు నూజివీడు ఏరియా ఆసుపత్రిలో ఉన్న బాలింతలకు బేబీ కిట్లు,రోగులకు పండ్లు అందజేసినట్లు ఇజ్జిగాని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాట్రాయి మండల పార్టీ మాజీ అధ్యక్షులు మరిడి చిట్టిబాబు, ఎర్రవారిగూడెం టిడిపి నాయకులు రాజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు అరికట్టడంలో మత పెద్దలు కీలక పాత్ర పోషించాలి



**భీమడోలు ,మేజర్ న్యూస్ :** స్థానికంగా వివాహాల నిర్వహణలో కీలకపాత్ర వహించే మత పెద్దలు, చర్చి ఫాదర్ లు,దేవాలయ పూజారులు, మసీద్ ఇమామ్‌లు తమ పరిధిలో చట్టవిరుద్ధంగా నిర్వహించే బాల్య వివాహాలను అరికట్టడంలో కీలక పాత్ర పోషించాలని, ఈ మేరకు ఐసిడిఎస్ కు సహకరించాలని, ఐసిడిఎస్ భీమడోలు ప్రాజెక్ట్ అధికారి ఎం. సునీల్ రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వందరోజుల పాటు కొనసాగే విధంగా బాల్య వివాహ ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. దీనిలో భాగంగా గుండుగొలను కస్టర్ పర్యవేక్షకులు.కె. కవిత ఆధ్వర్యంలో, అంగన్వాడీ కార్యకర్త బి రాజామణి సహకారంతో శుక్రవారం గుండుగొలను నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అంగనవాడి కార్యకర్తలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఇతర శాఖ సహకారంతో పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో క్లస్టర్ సూపర్వైజర్ తో పాటు,అంగన్వాడీ కార్యకర్తలు రాజమణి ,విజయలక్ష్మి చైల్డ్ కోఆర్డినేటర్ అధికారి రాజు, స్వచ్ఛంద సంస్థ క్రాఫ్ట్ కోఆర్డినేటర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు





**ఉండి, మేజర్ న్యూస్:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఉండి పెద్ద వంతెన సెంటర్లో మండల పార్టీ అధ్యక్షుడు కరిమెరక నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నారా లోకేష్ పుట్టినరోజు కేకును నాయకులంతా కలసి కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేదలకు దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ టిడిపి ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని వారన్నారుఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కాగిత సత్యనారాయణ, క్రస్టర్ ఇంచార్జ్ బాలరాజు,డిసి వైస్ చైర్మన్ మంతెన సాయి లచ్చిరాజు,జిల్లా అధికార ప్రతినిధి వనుమా శ్రీనివాస్,వాండ్రం సర్పంచ్ దాసరి వెంకటకృష్ణ, మాజీ జెడ్పిటిసి కాగిత మహంకాళి మాజీ ఎంపీపీ దలియా లక్ష్మీ టిడిపి ఉండి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కన్నెగంటి రూత్‌కళ,మహిళా సమైక్య అధ్యక్షురాలు కర్రీ జయలక్ష్మి శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జ ఇర్రింకి బుజ్జి,కరిమెరక శ్రీనివాస్,కందుల బలరాముడు,కునుకు శ్రీనివాస్,కొత్తకోట అనిల్, రామ బద్రి రాజు,తోట శ్రీరాములు (రాము) పెద్దింటి బాబు , అబ్రహం, ఇస్సాకు,తదితర నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మద్దిపాటి ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు




**ద్వారక తిరుమల,మేజర్ న్యూస్:** గ్రామంలో రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి వర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్తానిక కన్వెన్షన్లో నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మొగతడకల ఓం ప్రకాష్ సహకారంతో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపు మరియు చీ= ట్రస్ట్ ద్వారా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు,రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి సభ్యులు శ్రీమతి మొగతడకల లక్ష్మీరమణి శ్రీనివాస్ సొసైటీ చైర్మన్లు పోలిన శ్రీనివాసరావు,రేగంటి రాంబాబు గారు, బొబ్బ రాము గారు,రాజమండ్రి పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు, ముళ్ళపూడి దొరాజీ చౌదరి, రాజమండ్రి పార్లమెంట్ ఉపాధ్యక్షులు జమ్మూల సతీష్,రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఏపూరి దాలయ్య, రాజమండ్రి పార్లమెంట్ కార్యదర్శి దాసరి ధనలక్ష్మి ,నూవీజ వైస్ చైర్మన్ పోతన ధర్మరాజు,దేవరపల్లి సొసైటీ చైర్మన్ లు ఆంద్రు అనిల్, రాము, సర్పంచ్ శ్రీమతి కుంట స్వర్ణలత,గ్రామ పార్టీ అధ్యక్షులు పాకనాటి శేషు,మండలంలోని వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు,మండల జనసేన అధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి,మండల బిజెపి అధ్యక్షులు చిలక వీరస్వామి,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆపహరించిన నగదు స్వాధీనం




**– సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందుతుడి అరెస్టు ,రిమాండ్**

**కైకలూరు,మేజర్ న్యూస్,** స్థానిక కైకలూరు లోని కోరుకొల్లు రోడ్డులో అరటి పండ్లు –కోళ్లు హోల్ సేల్ వ్యాపారి మొవ్వ నాగేశ్వరరావు క్యాష్ కౌంటర్లో నగదు చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సాంకేతికత ఆధారంగా దర్యాప్తు చేశారు. ఆ ప్రాంతంలో ఉన్న సిసి టీవీ ఫుటేజ్ ఆధారంగా చాకచక్యంతో సదరు నిందితుడు మహమ్మద్ ఆసిఫ్ భాషను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో టౌన్ పోలీస్ స్టేషన్ లో సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ మాట్లాడుతూ స్థానిక ఇస్లాం పేటకు చెందిన ఆసిఫ్ భాష ఇతను కలిదిండి రోడ్డులోని బీరువాల కంపెనీలో పనిచేస్తున్నాడు సుమారుగా నాలుగు నెలల క్రితం ఇదే మొవ్వ నాగేశ్వరరావు క్యాష్ కౌంటర్ తెరవడం కష్టం కావడంతో ఓపెన్ చేసేందుకు టెక్నీషియన్గా వచ్చాడు. ఇతగాడు సంక్రాంతి పండగ సందర్భంలో కోడిపందాలు పేకాటలో వేలాది రూపాయలు పోయినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే మొవ్వ నాగేశ్వరరావు క్యాష్ కౌంటర్ వద్దకు దొడ్డిదారిలో వచ్చి క్యాష్ కౌంటర్ ను ఓపెన్ చేసి అందులో ఉన్న నగదు రెండు లక్షల 80 వేల రూపాయలను తీసుకుని గుట్టుచప్పుడు కాకుండా ఇంటికి వెళ్లిపోయాడని సీఐ తెలిపారు. అనంతరం పోలీసులు నిందితుడిని అదుపులోనికి తీసుకొని అతని వద్ద నుండి రెండు లక్షల 80 వేల రూపాయలను స్వాధీన పరుచుకుని నిందితుడను రిమాండ్కు తరలించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సైలు వెంకట్ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఏలూరులో ఏడు ప్రాంతాల్లో అమ్మవార్ల జాతర




**– ఆరు చోట్ల చీర,సారే సమర్పించిన మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు**

**ఏలూరు,మేజర్న్యూస్ :** నగరంలో 7 ప్రాంతాల్లో జరుగుతున్న అమ్మవార్ల జాతర్లు సందర్భంగా నగర ప్రథమ పౌరురాలుగా 6 చోట్ల అమ్మవార్లకు చీర,సారే సమర్పించామని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు.ఏలూరు నగరంలో మొత్తం ఏడు ప్రాంతాల్లో జాతరలు జరుగుతున్నాయి అన్నారు.5 ప్రాంతాల్లో జాతరలు ఈ నెల 25,26వ తారీకు లతో ముగియ నున్నాయన్నారు. ఈరోజు లక్ష్మీవార పేట అమ్మవార్లకు,ఆదివారపేటఅమ్మవార్లకు చీర సారే సమర్పించామన్నారు. ఏలూరు నగర పాలక సంస్థ మేయర్ గా,నగర ప్రథమ పౌరురాలుగా ఈరోజుతో ఆరు జాతర మేడలో అమ్మవార్లకు చీరా సారే సమర్పించడం జరిగిందని మేయర్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు.అమ్మవార్ల చల్లని దీవెనలు ఆశీస్సులు కరుణాకటాక్షం మా కుటుంబం పై అలాగే నగర ప్రజలందరూ పై ఉండాలని అమ్మవార్లను మొక్కుకొని చీర సారే సమర్పించి మొక్కుబడులు తీర్చడం జరిగిందన్నారు. శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య ఆదేశాలతో అదనపు సిబ్బందిని తీసుకొని జాతర జరిగిన రెండు రోజులు పూర్తి శానిటేషన్,మంచినీటి సరఫరా,వీధిలైట్లు, మెడికల్ క్యాంపులతో పాటు జిల్లా ఎస్పీ స్వయపరివేక్షణలో ట్రాఫిక్ నియంత్రణకు పూర్తి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. జాతర మహోత్సవ కార్యక్రమాలకు విచ్చేసిన అందరికీ పూర్తి సౌకర్యాలు కల్పిస్తామని ఈ సందర్భంగా మెయిన్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు. ఈరోజు అమ్మవార్ల జాతరమేడలను సందర్శించినా మేయర్ నూర్జహాన్ పెదబాబుకు జాతర కమిటీ అధ్యక్షులు,సభ్యులు ఘన స్వాగతం పలికి సత్కరించారు.మేయర్ వెంట కార్పొరేటర్లు జిన్నూరు కనక నరసింహారావు,సబ్బన శ్రీనివాసరావు, దేవరకొండ శ్రీనివాసరావు, ఈదుపల్లి కళ్యాణి తదితరులు ఉన్నారు.

# ఈ - నారీ సిఆర్పిలకు శిక్షణ



**పెదవేగి,మేజర్ న్యూస్:** పెదవేగిలోని వెలుగు కార్యాలయం, విజయరాయిలోని రైతు సేవా కేంద్రంలో ఏపీఎం ఎం.యేసు రత్నం అధ్యక్షతన ఈ– నారీ సిఆర్పిలకు శిక్షణ తరగతులు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమాలు ఈనెల 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు సిఆర్ పి ద్వారా నడుస్తున్న డ్వాక్రా కార్యక్రమాలు డ్వాక్రా లావాదేవీలు డిజిటలైజేషన్ చేసే కార్యక్రమంలో ప్రతి గ్రామ సంఘంలో 10 సంఘాలకు ఒక ఈ నారీలను తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇలా మండలంలోని 65 గ్రామాల సంఘాలకు 317 మంది ఈ నారీలను తీసుకోవడం జరిగిందని వీరు ముఖ్యంగా (మన డబ్బులు బిమన లెక్కలు )యాప్ ద్వారా పనిచేయవలసి ఉంటుందని సూచించారు. ఈ నారీలు ఎస్ హెచ్ జిల సమావేశాలు నిర్వహించి ప్రతి సభ్యురాలికి మన డబ్బులు మన లెక్కలు యాప్ డౌన్లోడ్ చేయించి వారి 20 సంఖ్యల ఐడీలు ఓపెన్ చేయించాలని సూచించారు. ఈ నారి పని సిఆర్పి పని సీసీలు కోఆర్డినేటర్ గా చేసుకోవాలని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎం ఏసురత్నం, సీపీలు జే డేవిడ్, ఎం విటల్, జి రఘుబాబు, కె సృజన తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి



**పాలకొల్లు,మేజర్న్యూస్:** మండలంలో లంకలకోడేరు గ్రామం రాజీవ్కాలనీకి చెందిన వర్ధనపు కిరణ్కుమార్(20) అనుమానాస్పదస్థితిలో మృతి చెందారు, వీరవాసరం మండలం నెలమూరు అమ్మవారి జాతరకై వెళ్లి తిరిగి రాకపోవడంతో 5రోజుల క్రితం పాలకొల్లు రూరల్ పోలీస్ స్టేషన్లో కుటుంబీకులు ఫిర్యాదు చేశారు, మ్యాన్ మిస్సింగ్గా కేసు నమోదు చేసుకున్న పోలీసులు వాలమర్రు కాలువలో శవమై తేలడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారంఇచ్చారు, పోస్టుమార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వాసుపత్రికి మృతదేహన్ని తరలించారు,ఈ కేసును రూరల్ సీఐ గుత్తుల శ్రీనివాస్,సబ్ ఇన్స్పెక్టర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు,

# వైసిపి నుండి జనసేనలో చేరిక



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరిన సుమారు 100 మంది. పోలవరం నియోజకవర్గం,పోలవరం మండలం ఎల్ ఎన్ డి పేట గ్రామానికి చెందిన వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు సుమారు 100 మంది శుక్రవారం బర్రింకలపాడు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రతి ఒక్కరికి పార్టీ కండువా కప్పి జనసేన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ పాలనపై అసంతృప్తి, జనసేన పార్టీ సిద్ధాంతాలు,పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు,అలాగే పోలవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సేవాభావంతో కూడిన పనితీరు, అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి తాము స్వచ్ఛందంగా జనసేన పార్టీలో చేరినట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పని చేస్తోంది. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, బాధ్యతలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పోలవరం మండల ప్రెసిడెంట్ గుణపర్తి చిన్ని, రాము, సీత, పలువురు జనసేన నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్ది , పారిజాత గిరి దేవాలయాలను దర్శించుకున్న నారా భువనేశ్వరి





**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** మండలంలోని గుర్వాయిగూడెం శ్రీ మద్ది ఆంజనేయ స్వామివారిని, శ్రీ గోకుల తిరుమల పారిజాతి గిరి వెంకటేశ్వర స్వామి దేవాలయాల ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం దర్శించుకున్నారు. మద్ది దేవాలయంలో భువనేశ్వరికి ఆలయ మర్యాదలతో అసిస్టెంట్ కమిషనర్ కార్య నిర్వహణ అధికారిణి ఆర్.వి.చందన స్వాగతం పలికారు. భువనేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. ఆలయ చరిత్రను ఆమె అర్చక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమెకు ఆలయ కమిషనర్ చందన పండితులచే వేదార్చన చేయించి, స్వామి వారి శేష వస్త్రాలుతో సత్కరించి చిత్రపటాన్ని తీర్థప్రసాదాలను అందజేశారు.వారితో జంగారెడ్డిగూడెం నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ ఉప,పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్, సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు,పరిమి సత్తిపండు, తదితరులు ఉన్నారు.అనంతరం శ్రీ గోకుల తిరుమల పారి జాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దేవస్థానంలో నారా భువనేశ్వరి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆమెను ఆలయ మర్యాదలతో కార్యనిర్వాహణాధికారి కలగర శ్రీనివాస్,ట్రస్ట్ బోర్డు చైర్మన్ అల్లూరి రామకృష్ణ స్వాగతం పలికి సత్కరించారు. టిడిపి నాయకులు పరిమి సత్తిపండు,పెనుమర్తి రామ్ కుమార్,అబ్బిన దత్తాత్రేయ, మానికల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**కలిదిండి /కైకలూరు,మేజర్ న్యూస్,** గత వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపి కూటమి ప్రభుత్వం గద్దెనెక్కడంలో నారా లోకేష్ కీలకపాత్ర వహించారని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన సందర్భంగా కూటమి నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేసి నారా లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్రంలో సుమారు 3132 కిలోమీటర్ల పాదయాత్ర చేసి ప్రజా సమస్యలు తెలుసుకుని కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే మెగా డీఎస్సీ ద్వారా 16347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి విద్యావ్యవస్థను భారతదేశంలోని అగ్రగామిగా నిలిపేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీ వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం, కూటమి నాయకులు తిరుమాని పాండురంగారావు, తిరుమాని గోపాల కృష్ణ.కొకా తాతయ్య.కొప నాతి వెంకటేశ్వరరావు. మోకా రామ కృష్ణ.దున్నా సత్యనారాయణ. తిరుమల శెట్టిశ్వర పరశు రాముడు. కొప నాతి శంకర్.తిరుమణి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ల పై ఫిర్యాదులు అందితే ఉపేక్షించేది లేదు





**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరిక**

**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం పాత బస్టాండ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరిసరాలను అంతా పరిశీలించారు. ఉదయం అల్పాహారం స్వీకరిస్తున్న వారితో కొంతసేపు మాట్లాడి అన్న క్యాంటీన్లో వడ్డిస్తున్న ఆహార పదార్థాలు నాణ్యత, రుచి, త్రాగునీరు, పరిసరాల పరిశు భ్రత తదితర అంశాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఎక్కువమంది ఆహార పదార్థాలు బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు.ఒక వ్యక్తి మాత్రం మధ్యాహ్నం భోజనంలో అన్నం సరిగ్గా ఉడకడం లేదని తెలి పారు. జిల్లా కలెక్టర్ కూడా స్వయంగా అల్పాహారం రుచిచూశారు. అనంతరం క్యాంటీన్ నిర్వాహకులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భారమైన ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఆహారానికి ఇబ్బంది పడకుండాఅన్న క్యాంటీన్లను నిర్వహిస్తుందన్నారు. వివిధ ప్రాంతాల నుండి పనులనిమిత్తం పట్టణాలకు వచ్చే ప్రజలు అల్పాహారం, భోజనం కొరకు ఎక్కువ మొత్తంలో డబ్బు ఖర్చు పెట్టలేని పరిస్థితిలో ఆహారాన్ని కూడా తీసుకొని పరిస్థితి ఉండకూడదనే ఆలోచన చేసి ఒక పూటకు కేవలం ఐదు రూపాయలు చొప్పున ఆహారాన్ని అందించడం చాలా గొప్ప విషయం అన్నారు.దీనిని ప్రజలు సక్రమంగా వినియోగించుకునేందుకు క్యాంటీన్ నిర్వాహకులు పరిశుభ్రమైన వాతావరణంలో, నాణ్యమైన వస్తువులతో, రుచికరమైన ఆహార పదార్థాలను అందించాలని, ఏదైనా ఫిర్యాదులు వస్తే సహించేది లేదని హెచ్చరించారు.అలాగే ఆహార పదార్థాలను వడ్డించేవారు తప్పనిసరిగా గ్లౌజులు ధరించాలని, క్యాంటీన్ లోపల,బయట, హ్యాండ్ వాష్ ఏరియాలో చాలా పరిశుభ్రతను పాటించాలని ఆదేశించారు. అనంతరం భీమవరం ఏరియా హాస్పిటల్ వద్ద ఆక్రమణలు తొలగించిన ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఆక్రమణదారులు ఎక్కడ ఉంటున్నారు ఆరా తీశారు.ఖాళీ స్థలంలో గ్రీనరీని అభివృద్ధి చేయాలని, టు వీలర్ పార్కింగ్ ను కొంతకాలం ప్రయోగాత్మకంగా నిర్వహించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.

ఏరియా హాస్పిటల్ వద్ద ఉన్న వంతెనపై నాలుగు చక్రాల వాహనాల రాకపోకలను నిరోధించేందుకు హర్డిల్స్ ఏర్పాటు ఎలా ఉందని అక్కడ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ద్విచక్ర వాహనాలు మాత్రమే వెళ్లేలా ఏర్పాటు చాలా బాగుందని, అన్ని వాహనాలు వెళ్లడం వలన తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తి చాలా ఇబ్బంది పడేవారమని ఇలాగే కొనసాగించాలని జిల్లా కలెక్టర్‌కు విన్నవించడం జరిగింది. ఈ సందర్భంలో భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, సహాయ మున్సిపల్ కమిషనర్ ఏ.రాంబాబు, టౌన్ ప్లానింగ్ అధికారి పార్థసారథి, శానిటరీ ఇన్స్పెక్టర్, తదితరులు ఉన్నారు.

## కుటుంబ సమగ్ర సర్వే పారదర్శంగా చేయాలి : ఎంపీడీవో మనోజ్



**ఉంగుటూరు,మేజర్ న్యూస్ :** కుటుంబ సమగ్ర సర్వే పార దర్శంగా చేయాలని గంజి రాజ్ మనోజ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్ను నీటి పన్ను నూరు శాతం వసూలు చేయాలని కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు జి రమేష్ బాబు, టి ముత్తయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రూ.1కోటితో నిర్మించే మెటల్ రోడ్డుతో ఆక్వారంగ రవాణాకు మేలు



**భీమడోలు ,మేజర్ న్యూస్ :** కొల్లేరు సరస్సు లోతట్టు ప్రాంతమైన కోరుకొల్లు పంచాయతీకి చెందిన రత్నాపురం ఆవాస ప్రాంతం నుంచి గుండుగొలను వరకు దాదాపుగా రూ. 1కోటి రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న మెటల్ రోడ్డు వల్ల ఆక్వారంగ రవాణా వ్యవస్థకు మేలు జరుగుతుందని, గుండుగొలను సహకార సంఘం అధ్యక్షులు సిరిబత్తిన కొండబాబు అన్నారు.ఆ ప్రాంతవాసులు, ముఖ్యంగా ఆక్వా రైతులు తమకు సరైన రహదారి లేని కారణంగా, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతి, ఆక్వా సాగుకు అవసరమైన దిగుమతుల రవాణాకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు దృష్టికి తెచ్చారు.దీనిపై స్పందించిన శాసనసభ్యులు రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులను ఉపాధి హామీ పథకం నుంచి కేటాయించారు. గతంలోనే రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో ఆ రోడ్డు నిర్మాణ పనులకు గుండుగొలను సొసైటీ అధ్యక్షులు కొండబాబు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన గుత్తేదారులకు రోడ్డు నిర్మాణంలో నాణ్యతను పాటించడంతోపాటు,పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు.

## ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ



**ఉండి,మేజర్‌న్యూస్:** ఈనెల 25వ తేదీ జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా ఉండి మండలం మహాదేవపట్నం గ్రామంలో డిప్యూటీ ఎంపీడీవో కె.గోపాలకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి వాటిలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో గోపాలకృష్ణ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని ఎటువంటి ప్రలోభాలకు తలగకుండా ఓటు హక్కును ఆయన ఓటర్లను కోరారు. ఓటు వినియోగించకోవడంలో చాలామంది నిర్లక్ష్యం వహిస్తున్నారని ఓటు హక్కును వినియోగించుకోవడంలో నిర్లక్ష్యం వహించకుండా ఓటు ద్వారామంచి నాయకుడిని ఎన్నుకోవాలని తద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జెవిటి నాయుడు, వీఆర్వో చిన్నారావు సచివాలయ సిబ్బంది డి పి ఎల్ వోలు స్కూలు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు.

# నేడు చాట్రాయిలో ప్రజా దర్బార్ : మంత్రికి సమస్యల స్వాగతం





**– ప్రజల తరుపున సూర్య దినపత్రిక సమస్యల కథనం**

**చాట్రాయి,మేజర్‌న్యూస్:** చాట్రాయి మండలంలో రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శనివారం నిర్వహించే ప్రజాదర్బార్ కు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. దశాబ్దాల కాలంగా ముఖ్యంగా మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలకు ప్రధాన రహదారి అనుకూలంగా లేకపోవడంతో గుంతల రోడ్లలోనే ప్రయాణాలు కొనసాగించాల్సి వస్తుంది. దీంతోపాటు మండలంలో 16 పంచాయితీ గ్రామాల వీధులలో రహదారి, డ్రైనేజీ వ్యవస్థలు సరిగ్గా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం ప్రధాన రహదారులు లేకపోవడంతో వర్షపు నీటితో నిండిపోయి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. వీటితోపాటు చీపురుగూడెం,కోటపాడు, మంగపేట ప్రజలు సమీప పట్టణమైన చింతలపూడి వెళ్లడానికి వర్షాకాలంలో సుదూర ప్రయాణం కొనసాగించి వెళ్ళవలసి వస్తుంది. ఈ గ్రామాల ప్రజలు చిరకాల వాంఛగా ఉన్న గంగారం నుండి మంకొల్లుకు వచ్చే కాలవల వద్ద వంతెన నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. వీటితోపాటు నరసింహారావు పాలెం,చిన్నంపేట, బూరుగుగూడెం గ్రామాలలో ప్రధాన రహదారి పూర్తి చిత్తడి చిత్తడిగా మారింది. అలాగే వీటితోపాటు మండల కేంద్రమైన చాట్రాయిలో ట్రాఫిక్ సమస్య ప్రజలను వెంటాడుతుంది. ఇరుకు రోడ్డు కారణంగా ఒక్కొక్కసారి నిమిషాల తరబడి ట్రాఫిక్ లో వాహనదారులు ఇరుక్కుపోవలసి వస్తుంది.

అలాగే ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలకు సొంత భవనాలు లేవని, పర్మినెంట్ అధికారులు లేరని కూటమి ప్రభుత్వం భాగస్వాములైన బిజెపి నాయకులు జిల్లా అధికారులకు స్వయంగా వినతి పత్రాలు అందజేశారు. ప్రజలు అందించే వినతి పత్రాల సమస్యలతో పాటు ప్రధాన సమస్యలు మంత్రి కొలుసుకు స్వాగతం పలుకుతున్నాయి. ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లకపోయినా సూర్య నేటి దినపత్రిక తరఫున సమస్యలను ఆవిష్కరించటం జరుగుతుంది.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**– కేక్ కట్ చేసి తినిపించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** ఐటీ శాఖ మంత్రి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మ దినాన్ని పురస్కరించు కుని బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శు క్రవారం ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు శాసన సభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి మంత్రి నారా లోకేష్‌కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ రంగ అభివృద్ధిలో మంత్రి నారా లోకేష్ పాత్ర అనన్యసాధారణమని కొనియాడారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, పరిశ్రమలను రాష్ట్రానికి ఆకర్షించడం,సాంకేతిక రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలపడానికి ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము,తోట రవి, గుణపర్తి చిన్ని, మెట్ట బుచ్చిరాజు, గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ,గూడెల్లి లక్ష్మీనారాయణ,రాము,కంకిపాటి వంశీ,కొవ్వల క్రాంతి కుమార్, జనసేన వీర మహిళ సీతతో పాటు కూటమి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఉద్యోగుల సమ్మెకు సీఐటీయూ మద్దతు



**వేలేరుపాడు, మేజర్ న్యూస్ :** ఈ నెల 27 న నిర్వహించే బ్యాంక్ ఉద్యోగుల సమ్మెకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి మడివి దుర్గారావు మద్దతు తెలిపారు. శుక్రవారం యూనియన్ బ్యాంక్,ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఉద్యోగులను కలిసిన సీఐటీయూ బృందం మాట్లాడుతూ పని భారం పెరిగి, బ్యాంకు సిబ్బంది తగ్గించడం తగదన్నారు.బ్యాంక్ ఉద్యోగుల ఒత్తిడి, భౌతిక,మానసిక ఆరోగ్యం పట్ల కేంద్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.వారానికి ఐదు రోజుల పని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మల రమేష్, బొగరి వెంకటేశ్వర్లు,కొత్త వెంకటేశ్వర్లు,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువనేత నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

**– గ్రామ గ్రామాన తెలుగు తమ్ముళ్ల జోష్‌తో ఘనంగా శుభాకాంక్షలు**



**ఆగిరిపల్లి మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి యువనేత నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రమైన ఆగిరిపల్లి టిడిపి జెండా దిమ్మ దగ్గర మండల టిడిపి అధ్యక్షులు నక్కనబోయిన వేణు కూటమి నేతలు,పార్టీ శ్రేణులతో కలిసి కేకులు కట్ చేసి మంత్రి నారా లోకేష్‌కి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ గ్రామాన పార్టీ కార్యకర్తలు,అభిమానులు ఉత్సాహంతో పాల్గొని నినాదాలతో వాతావరణాన్ని ఉత్సవమయంగా మార్చారు. యువనేత నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, నాణ్యమైన విద్యా వ్యవస్థ కోసం చేస్తున్న కృషి ప్రశంసనీయని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత ప్రగతిపథంలో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజర్ కార్యదర్శులు ఆరేపల్లి శ్రీనివాసరావు, దొండపాటి ఏసు పాదం, మండల ప్రధాన కార్యదర్శి కొల్లిపర సాంబశివరావు, టిడిపి కార్యదర్శి షేర్ చాన్ భాషా, మండల టీడీపీ కోశాధికారి యండూరి ప్రణీత్,టౌన్ టిడిపి అధ్యక్షుడు పామర్తి నరసింహారావు, నెరుసు సతీష్,ఎస్ఎస్ బాబు,మడుపల్లి గోపాల్,నలజాల హరిబాబు,బోనం శ్రీను మండల బిజెపి మాజీ అధ్యక్షులు కొవ్వలి బాబురావు, కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాల్లో భాగమయ్యారు.

# రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహా కుంభాభిషేకం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** పట్టణంలోని భైనేరు ఒడ్డున గల శ్రీ ఉమా సహిత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో శు క్రవారం మహాకుంభాభిషేకాన్ని ఆలయ చైర్మన్ మేకా సింహాద్రి, ప్రధాన అర్చకులు మేడూరి రవితేజ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయంలో జరగనున్న పూజా కార్యక్రమాలను చైర్మన్ సింహాద్రి తెలిపారు.ఈనెల 26వ తేదీ సోమవారం ఉదయం స్వామివారి శిఖరముకు మహాకుంభాభిషేకములు, పూర్ణాహుతి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం అఖండ అన్న సమారాధన జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ ఊడా రామ్ గోపాల్ ,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈరోజు జరిగిన పూజా కార్యక్రమాల్లో మేకా సింహాద్రి,బచ్చు రామ్మోహన రావు, కాటేపల్లి తాతయ్య దంపతులు పాల్గొన్నారు.

## చక్రదేవరపల్లిలో బేటి బచావో - బేటి పడావో



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** మండలంలోని చక్రదేవరపల్లిలో అంగ న్వాడీ కేంద్రంలో శు క్రవారం బేటి బచావో – బేటి పడావో కార్యక్రమంలో భాగంగా వసంత పంచమి సరస్వతి పుట్టినరోజు సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ సత్యనారాయణ పాల్గొని ప్రసంగించారు. ఐసిడిఎస్ సిడిపిఓ పి.బ్యూలా అధ్యక్షతన సమావేశం జరిగింది.ప్రభుత్వాలు మహిళలకు,గర్భిణీలకు అందిస్తున్న సౌకర్యాలను వివరించారు.బాల్యవివాహ ముక్తి భారత్ లో భాగంగా ప్రతిజ్ఞ కూడా చేయించారు.

## జిల్లా జైల్లో అధికారులకు,ఖైదీలకు వైద్య పరీక్షలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా జైల్లో జైలు అధికారులకు, సిబ్బందికి, ఖైదీలకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించామని సెయింట్ జోసెఫ్ డెంటల్ కళాశాల వైద్య బృందం తెలిపింది. జిల్లా జైల్లో శు క్రవారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.దంత వైద్యులు పావన సంధ్య, ప్రశాంత్, విష్ణు ప్రియ వీరికి వైద్య పరీక్షలు నిర్వహించారు.150 మంది ఖైదీలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు కూడా అందించామన వైద్యులు తెలిపారు.

## బిజెపి దిమ్మల నిర్మాణానికి స్థలాలు కేటాయించాలి



**చాట్రాయి,మేజర్ న్యూస్,** ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణ యం మేరకు మన ఊరు మన జెండా కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్లో అన్ని గ్రామాలలో నిర్వహించాలని రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశించారని బిజెపి దళిత మోర్చా అధ్యక్షులు బుర్రి శ్రీకర్ తెలిపారు. ఇందులో భాగంగా చాట్రాయి మండలంలో అన్ని గ్రామాలలో కూడా భారతీయ జనతా పార్టీ దిమ్మల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయటంతో పాటు స్థలాలను కేటాయించాలని, అలాగే మండల కేంద్రంలో భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి విగ్రహ ఏర్పాటుకు స్థలం మంజూరు చేయాలని శుక్రవారం స్థానిక డిప్యూటీ తహసిల్దార్ కు వినతిపత్రం అందజేసినట్లు శ్రీకర్ తెలిపారు. మన ఊరు మన జెండా కార్యక్రమం ద్వారా భారతీయ జనతా పార్టీని ప్రజల్లోకి తీసుకువెళటమే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు శ్రీకర్ తెలిపారు.

# అన్ని వర్గాలకు నారా లోకేష్ అండ





– ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు

– ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

**తణుకు,మేజర్ న్యూస్ :** యువగళం పాదయాత్ర ద్వారా 3,400 కిలోమీటర్లు పైగా పాదయాత్ర చేసి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి భరోసా కల్పించిన మంత్రి నారా లోకేష్ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు కృషి చేస్తున్నారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. మంత్రి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని శుక్రవారం తణుకు నియోజకవర్గం వ్యాప్తంగా పరి సేవా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం హెల్మెట్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను సరి చేసే విధంగా మంత్రి లోకేష్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఎన్నో భారీ ప్రాజెక్టులను రాష్ట్రంలోకి తీసుకువచ్చేందుకు ఆయన చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరూ గర్తించుకోవాలని కోరారు. లోకేష్ జన్మదినం పురస్కరించుకొని తణుకులో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా హెల్మెట్ వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ పాల్గొని మాట్లాడుతూ హెల్మెట్ లేకపోవడంతో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులు 80 శాతం మృత్యువాత పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సారథ్యంలోరాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే రాధాకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## మంత్రి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు



**ద్వారకతిరుమల,మేజర్‌న్యూస్:** గ్రామంలో రాష్ట్ర ఐటీ ,విద్యాశాఖమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా చిన్న వెంకన్న ఆలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్లను ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొగతడకల ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీగా బయలుదేరి స్తానిక వి కన్వెన్షన్‌లో నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు తెలుగుదేశం.పార్టీ యువ నాయకులు మొగతడకల ఓం ప్రకాష్ ఆధ్వరంతో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపు , ఎన్టిఆర్ ట్రస్ట్ ద్వారా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేసి 30మందికి పైగా డాక్టర్స్ ఈ క్యాంపులో పాల్గొని 2500 మందికి మెడికల్ చెకప్ లు వంద మందికి పైగా బ్లెడ్ డొనేట్ చేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల నుంచి కూటమి నాయకులు, అభిమానులు, భారీ ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులకు సరస్వతి దేవి అనుగ్రహం ఉండాలి




**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** విద్యార్థులకు సరస్వతి దేవి అనుగ్రహం ఉండాలని పూర్వ విద్యార్థి, తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లూరు కృష్ణమోహన్ తెలిపారు. సరస్వతి దేవి జయంతి సందర్భంగా బుట్టాయి గూడెం జిల్లా పరిషత్ హై స్కూల్లో ఉన్న సరస్వతి దేవి విగ్రహానికి శుక్రవారం ఆయన పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ విద్యార్థులకు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. సరస్వతి దేవి ప్రతి ఒక్కరి ఇంట్లో ఉండాలని ఆయన తెలిపారు.

చదువుకుంటేనే సమాజంలో గౌరవంగా ఉంటామని ఆర్థికంగా అభివృద్ధి చెందుతామని ఆయన పేర్కొన్నారు. చదువు ద్వారానే కుటుంబాలు వెలుగులు వస్తాయని అయిన వివరించారు. అనంతరం విద్యార్థులకు ఆయన పెన్నులు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

# క్వాంటం కంప్యూటింగ్ ఆంధ్ర అభివృద్ధిపై సదస్సు





– హాజరైన సాంకేతిక నిపుణులు చాగంటి నరేంద్ర

**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఐటీ అండ్ హెచ్‌ఆర్‌డీ మంత్రి, యువ నాయకుడు నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని గౌతమీ డిగ్రీ కాలేజ్ ప్రాంగణంలో క్వాంటం కంప్యూటింగ్ – ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ వృద్ధి" అనే అంశంపై అవగాహనా సదస్సును నిర్వహించారు. సాంకేతిక రంగ నిపుణులు చాగంటి నరేంద్ర నాయకత్వంలో,సాఫ్ట్‌వేర్ నిపుణులు తోట రోహిత్ సూర్య ప్రకాష్ సంకు గణతేజ్ మార్గదర్శకత్వంలో ఏర్పాటుచేసిన చేసిన ఈ సెమినార్‌లో క్వాంటం కంప్యూటింగ్ మౌలిక సూత్రాలు, ప్రస్తుత ప్రపంచంలో దాని వినియోగం, భవిష్యత్‌లో ఐటీ రంగం, పరిశ్రమలు, ఆరోగ్యం, బ్యాంకింగ్, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాల్లో వచ్చే మార్పులపై విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించారు. ప్రభుత్వం టెక్నాలజీ రంగ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, అమరావతి క్వాంటం వ్యాలీ,ఐటీ పెట్టుబడులు, యువతకు రాబోయే ఉద్యోగ అవకాశాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానాలకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను ఎలా పెంపొందించు కోవాలనే అంశాలపై వక్తలు వివరించారు.

ఈ సెమినార్ విద్యార్థుల్లో టెక్నాలజీపై ఆసక్తిని పెంచడమే కాకుండా, వారి భవిష్యత్ కెరీర్ దిశగా ప్రేరణనిచ్చిందని నిర్వాహకులు తెలిపారు. సెమినార్ అనంతరం కళాశాల విద్యార్థుల సమక్షంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను నిర్వహించారు.చాగంటి మల్లికార్జున రావు,గరగాచిన్న,షేక్ వల్లి,చాగంటి కిషోర్,మురళీ కృష్ణ సునీల్,వేణు ఇతర మిత్రులు, కళాశాల అధ్యాపకులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉంగుటూరు మండలానికి స్వచ్ఛ రథం



**ఉంగుటూరు, మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలానికి వచ్చిన స్వచ్ఛ రథాన్ని ఎంపీడీవో మనోజ్ శుక్రవారం పరిశీలించారు. ఈ రథాన్ని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ధర్మరాజు ప్రారంభిస్తారన్నారు. ఈ రథం మండలంలో 27 గ్రామ పంచాయతీలో రోజుకొక గ్రామం వెళ్తుందన్నారు. ఇంటికొచ్చి స్వచ్ఛ రథంలో ప్రజలు పొడి చెత్తను వేయాలన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు ముందుగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో గెడ్డం రమేష్ బాబు, మండల పరిషత్ ఏవో ఆంజనేయ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక స్వావలంబన దిశగా స్వయం సహాయక సంఘాలు : ఎమ్మెల్యే పితాని



**పోడూరు, మేజర్ న్యూస్:** ఆర్థిక స్వలంబన దిశగా స్వయం సహాయక సంఘాలు పనిచేయాలని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పోడూరు మండలం కొమ్ముచిక్కాల క్యాంపు కార్యాలయంలో వెలుగు సమైక్య అధికారులు గ్రామ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకుని కుటుంబ పోషణకు ఆర్థిక ఉన్నతికి సహకరించేలా వారి ఆర్థిక పరిపుష్టికి దోహదం చేసే యూనిట్లు నెలకొల్పాలని వెలుగు సంఘం ఏపీఎంలకు ఆయన ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో స్త్రీ శక్తి పథకంలో ప్రతి మహిళ స్వయంకృషితో ఎదిగేలా చర్యలు చేపడుతుందని గుర్తు చేశారు. గ్రామ సంఘ అధ్యక్ష కార్యదర్శులు వెలుగు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోడూరు పెనుమంట్ర ఏపిఎం,సీసీలు, సిఏలు, గ్రామ సంఘం అధ్యక్షులు కార్యదర్శులు మండల వెలుగు సంఘం అధ్యక్షులు, కూటమి మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## వేగంగా వాహనాలు నడపకూడదు : ఎస్సై చెన్నారావు



**కామవరపుకోట, మేజర్ న్యూస్ :** వాహనదారులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం కామవరపుకోట దుర్గా మహల్ సెంటర్ వద్ద పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వాహనదారులకు ప్రమాదాల నివారణ సూచనలను తెలిపారు. ప్రతి ఒక్కరు సరియైన వాహన పత్రాలతో పాటు, హెల్మెట్ ధరించాలన్నారు. యువకులు వేగ నియంత్రణ పాటించాలని అతివేగం ప్రమాదాలను తెచ్చిపెడుతుందని సూచించారు. పలు వాహనాల పత్రాలను పరిశీలించారు.

## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ



**టి.నరసాపురం మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారాలోకేశ్ జన్మదినం పురస్కరించుకుని మండలంలోని వెలగపాడు, వీరభద్రవరం, బొర్రంపాలెం అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో చదువుకునే సుమారు 600 మంది విద్యార్థులకు శుక్రవారం తెలుగుదేశం పార్టీరాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు పంపి చేశారు. ఈసంధర్భంగా వీరభద్రవరంలో కేక్ కోసిన అనంతరం మాట్లాడుతూ లోకేశ్ పార్టీ, ప్రజల కోసం నిబద్ధత, కార్యదీక్షతతో పని చేసే నాయకుడన్నారు. విద్యామంత్రిగా విద్యాశాఖలో వినూత్న మార్పులు తెచ్చారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆచంట సూర్యనారాయణ, జోనుబోయిన సోంబాబు, కాల్నీడి రాంబాబు, గండబోయిన వెంకట్రా తోట లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగాల కల్పనే మంత్రి లోకేష్ లక్ష్యం




**- జిల్లా టిడిపి అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి**
**- 11 మంది కి తోపుడు బండ్లు అందజేత**


**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఒకపక్క నవ్యాంధ్రకు భారీగా పెట్టుబడుల ఆకర్షణ, మరోపక్క యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర మంత్రి, టిడిపి యువనేత నారా లోకేష్? ముందుకెళు తున్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఇదే లక్ష్యంతో రాష్ట్ర ప్రజలందరికీ నారా లోకేష్ మరిన్ని మేళ్ళు చేకూర్చాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర విద్యాశాఖామంత్రి,టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకు ని టిడిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. అందులో భాగంగా స్థానిక పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 11మంది చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. వ్యాపారులకు తన సొంత నిధులతో సమకూర్చిన తోపుడు బండ్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బడేటి చంటి వారికి భరోసా కల్పించారు. ఈశ్రీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆయన స్ఫూర్తితోనే సేవాకార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎమ్మెల్యే లక్షలాది ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా లోకేష్ పరిశ్రమిస్తున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం, పార్టీ నాయకులు ఆర్నేపల్లి తిరుపతి, పూజారి నిరంజన్, జంపా సూర్యనారాయణ, వీరమాచినేని చందు, రెడ్డి ఈశ్వరరావు,సిరిశెట్టి నారాయణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సయ్యద్ ఆరిషాను అభినందించిన ఎమ్మెల్యే బాలరాజ



**టి.నరసాపురం,మేజర్ న్యూస్ :** టి.నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీ డియట్ చదువుచున్న సయ్యద్ ఆరిషా ఇటీవల కాకినాడలో నిర్వహించిన జోనల్ స్థాయి స్పెల్ బీ పో టిలలో ప్రథమ స్థానం సాధించింది. జోనల్ స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన ఆరిషాను జీలుగుమిల్లి మండలం బరింకలపాడు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరిషా భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదిగి,తాను చదువు చున్న పాఠశాలకు, పోలవరం నియోజకవర్గానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టి. నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఎల్ స్వామి, మండల విద్యాశాఖాధికారులు టి రామ్మూర్తి, ఎస్ కళ్యాణి, సామాజిక కార్యకర్త సయ్యద్ నాజర్ పాషా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దృష్టికి వీరిశెట్టిగూడెం సమస్యలు



**కామవరపుకోట,మేజర్ న్యూస్ :** శుక్రవారం ఏలూరు పర్యటనకి వచ్చిన రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి కొలుసు. పార్థసారధిని,చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణతో కలిసి వీరిశెట్టిగూడెం మాజీ సర్పంచ్ బొప్పన.వీరశేఖర్ రావు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గ్రామంలోని స్థానిక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. దాసి.యేసురత్నం,పూతీనీ డి.మోహన్ రావు,భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జోసెఫ్ దంత వైద్య కళాశాల విద్యార్థులకు వివిధ పోటీలు




**పెదవేగి,మేజర్ న్యూస్ :** సెయింట్ జోసెఫ్ దంతవైద్య కళాశాల లో ప్రపంచ ప్రోస్తోడోంటిస్ట్ దే సందర్భంగా కళాశాల ఆవరణలో ప్రోస్తో డిపార్ట్మెంట్ వారు ఈ నెల 2వ తేదీ నుంచి 23వ తేది వరకు కళాశాల ఆవరణలో విద్యార్థులకు వివిధ రకాలైన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమం కళాశాల చైర్మన్, ఏలూరు పీఠాధిపతులు మోస్టర్ రెవరెండ్ బిషప్ జయరావు పొలిమేర ఆశీస్సులతో నిర్వహించారు. ఈ కార్యక్రమం హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ సీతారాం ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఆ డిపార్ట్మెంట్ డాక్టర్స్ శివకిరణ్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ప్రియాంక డాక్టర్ అజయ్, పాల్గొన్నారు. ఆ డిపార్ట్మెంట్లో ట్రీట్మెంట్ ఆప్షన్ బోర్డు ని కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ రెవ. జి.మోజెస్ ప్రారంభించారు. రోగులకు ఫిబ్రవరి మొదటి వారం వరకు తీసి పెట్టుకునే పళ్లకి ఉచిత ట్రీట్మెంట్, స్థిర కట్టుడు పళ్ళకు 20శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి డాక్టర్ సీతారాం ప్రసాద్ తెలిపారు. విద్యార్థులు వివిధ పోటీలలో ప్రదర్శించిన వాటిని డిస్ప్లేలో వీక్షించారు. కళాశాల నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ చదివి వెళ్ళిపోయిన విద్యార్థులను సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఫెలిక్స్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ శ్రీవరాజు, వైస్ ప్రిన్సిపాల్స్, కళాశాల, ఇతర డిపార్ట్మెంట్ల హెచ్ ఓ డి సి, టీచింగ్ స్టాఫ్ విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల ఆవరణలో విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసినారు 20 మంది రోగులకు ఉచితంగా పళ్ళసెట్లు, స్వీట్స్ పంచారు.

## తల్లీ ,కుమార్తె జంట హత్యల కేసులో నిందితులు అరెస్ట్



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం దళితపేటలో ఈనెల 20వ తేదీ రాత్రి తల్లీ ,కుమార్తె జంట హత్యల కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నామని ఇంచార్జ్ డిఎస్పి యు.రవిచంద్ర తెలిపారు. స్థానిక సీఐ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలపాల చిన జీలుగులమ్మ,ముప్పిడి చుక్కమ్మలను ముప్పిడి వివేక్ గొడ్డలితో దారుణంగా హతమార్చిన ఘటనలో జీలుగులమ్మ కుమార్తెలు కలపాల ధనలక్ష్మి,పెదపెట్ల ఉషారాణిలను తీవ్రంగా గాయపరిచిన నేరంలో ఈ అరెస్టులు జరిగాయని తెలిపారు. గత కొంతకాలంగా కలపాల చిన జీలుగులమ్మ కుటుంబానికి నిందితుడు ముప్పిడి వివేక్ కుటుంబానికి పూర్వీకుల నుంచి సంక్రమించిన ఆస్తి తగాదా ఉందని ఈ నేపథ్యంలో 20వ తేదీ రాత్రి జరిగిన గొడవలో వివేక్,మణి మహేంద్ర,నాగేశ్వరి,కొత్తూరి శ్యామ్ కుమార్,జువైనల్ మరొకరు కలిసి మృతులను హతమార్చడం, జీలుగులమ్మ కుమార్తెలు ధనలక్ష్మి, ఉషారాణిలను గాయపరిచిన నేరారోపణ పై అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.జీలుగులమ్మ కుమార్తె ఉషారాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేశామని వివరించారు. మీడియా సమావేశంలో చింతలపూడి, జంగారెడ్డి గూడెం సిఐలు టి.క్రాంతి కుమార్,ఎంవి సుభాష్,ఎస్ఐ వీరవర ప్రసాద్ ,సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మంత్రి కొలుసు ఆధ్వర్యంలో ప్రజా దర్బార్



**చాట్రాయి మేజర్ న్యూస్** రాష్ట్ర గృహ నిర్మాణ, సమా చార పౌర సంబంధాల శాఖామాత్యులు కొలుసు పార్థసారధి ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఇజ్జగాని వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మండల ప్రజలు తమ సమస్యల వినతి పత్రాలను అందించవచ్చని ఇజ్జగాని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్వయంగా మంత్రి వినతి పత్రాలను స్వీకరించి సంబంధిత అధికారులతో వెనువెంటనే మాట్లాడి పరిష్కరించటం జరుగుతుందన్నారు.

## హర్షిత స్కూలు రాణికి కోర్టులో చుక్కెదురు

**- ముందస్తు బెయిలు తిరస్కరించిన కోర్టు**



**కామవరపుకోట,మేజర్ న్యూస్,** రాష్ట్రంలోనే సంచలనం సృష్టించిన తడికలపూడి హర్షిత స్కూలు నందిగం రాణికి శుక్రవారం కోర్టులో చుక్కెదురు అయింది. హర్షిత స్కూలులో డిపాజిట్ల పేరిట అనేక మందిని మోసగించిన కేసులో ఏ 1, నందిగం రాణి, ఏ 2 నందిగం ధర్మరాజు లతోపాటు ఏ 4 గవిర్ని రమేష్, ఏ 5 గవిర్ని కృష్ణారావులకు ఏలూరు కోర్టు ముందస్తు బెయిల్ తిరస్కరించింది.

తడికలపూడి పోలీస్స్టేషన్లో నమోదైన క్రైమ్ నం.181/2023కు సంబంధించి నిందితులు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్పై విచారణ జరిపిన ఏలూరు ఫ్యామిలీ కోర్ట్ – కమ్ అదనపు జిల్లా అండ్ సెషన్స్ న్యాయస్థానం, ఎ1తో పాటు ఎ2, ఎ 4 ఎ5లకు ముందస్తు బెయిల్ మంజూరు చేయలేమని స్పష్టంగా పేర్కొంటూ వారి పిటిషన్ను కొట్టివేసింది.

హర్షితా స్కూల్లో డిపాజిట్ల పేరుతో అనేక మంది బాధితుల నుంచి డబ్బులు వసూలు చేసి మోసం చేసిన కేసుల్లో కూడా వారు నిందితులుగా ఉన్నారు.ఈ ఉత్తర్వులతో నందిగం రాణి,ధర్మరాజు దంపతులపై చట్టపరమైన చర్యలు కొనసాగేందుకు కోర్టు కఠిన వైఖరి స్పష్టమైంది.